కాంట్రాక్ట్ కార్మికుల నుంచి లంచం తీసుకున్న ఇద్దరి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14 : ఉద్యోగాల రికార్డుల్లో పేరు మార్పిడి కోసం మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల నుంచి లంచం తీసుకొని మోసం చేసిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ తెలిపారు. బుధవారం పట్టణ సీఐ బన్సీలాల్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో గత సంవత్సరం 22 మంది కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు అనారోగ్య సమస్యల కారణంగా వారికి బదులుగా వారి కుమారులు విధులు నిర్వర్తించేవారు. తల్లిదండ్రులకు బదులుగా రికార్డుల్లో తమ పేర్లను నమోదు చేయాలని వారి కుమారులు సందనగిరి సామ్యూల్, సందా రాజేశ్, రాయల అరుణ్ కుమార్, దామెర సుధాకర్, పల్లెపు సందీప్, సుందిళ్ల మధుకర్, చిప్పకుర్తి తిరుపతి, పొనూరి పవన్ కుమార్ అప్పటి కాంట్రాక్ట్ లేబర్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల నవీన్ (చింటూ), సంఘం గౌరవ అధ్యక్షుడు ప్రస్తుత 5వ వార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణను సంప్రదించారు. 8 మంది కార్మికుల నుంచి పేరు మార్పిడికి రూ.55 వేలు చొప్పున వసూలు చేశారు. ఏడాదైనా రికార్డుల్లో పేర్లు మారకపోవడం, డబ్బులివ్వాలని అడిగితే ఇవ్వకపోవడంతో బాధితులు వేర్వేరుగా ఫిర్యాదు చేయడంతో మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో 7 కేసులు నమోదయ్యాయి. మోసానికి పాల్పడిన సుదమల్ల హరికృష్ణ, మడుగుల నవీన్‌ను టౌన్ సీఐ బన్సీలాల్, ఎస్ఐ సనత్, సిబ్బందితో కలిసి బుధవారం అరెస్ట్ చేశారు. కార్మికుల నుంచి రూ.4.40లక్షలు వసూలు చేసి అందులో రూ.2 లక్షలు నవీన్‌కు మిగతావాటిని హరికృష్ణ తన సొంతానికి వాడుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సనత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నస్పూర్, ఆగస్టు 14 : ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో మూడవ దఫా అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొదటి, రెండవ దఫాల్లో అప్లయి చేసుకున్న వారు కేవలం ఆప్షన్స్ ఇస్తే సరిపోతుందని తెలిపారు.

అవగాహన సదస్సు

హాజీపూర్, ఆగస్టు 14 : జిల్లాలో గీత కార్మికులకు వారి రక్షణ కొరకు మండలంలోని వేంపల్లి గ్రామంలో అవగాహన సదస్సును జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి నందగోపాల్, మంచిర్యాల ఎక్సైజ్ సీఐ గురువయ్య, బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ , చెన్నూర్ ఎక్సైజ్ సీఐ హరి, గీత కార్మికులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, DIVYA TADIWAR, W/o. Srinivas Busi, R/o. H.No. 3-49, Bhosi, Tanoor Mandal, Nirmal-504 103, have Changed My Surname to "DIVYA BUSI".
NT-336751

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

మంచిర్యాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఆగస్టు 14 : మంచిర్యాల జిల్లాలో బుధవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాట్లను ఆర్డీవో రాములు, డీఆర్డీవో కిషన్‌లతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు జాతీయ పతాకావిష్కరిస్తారని, అనంతరం వివిధ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి పరిశీలించారు.

వేడుకలకుశాసన మండలి డిప్యూటీ చైర్మన్ రాక

జిల్లా కేంద్రంలో స్వాత్రంత్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు.

షీ టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు

కెరమెరి, ఆగస్టు 14 : మహిళలు, పిల్లల సంరక్షణ, భద్రతే లక్ష్యంగా షీ టీం భరోసా సెంటర్ పనిచేస్తాయని షీ టీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలు, పిల్లల చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు పర్యవేక్షణలో షీ టీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్ మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, ఆత్మహత్యలు, డ్రగ్స్ , బాల్య వివాహాలు, వరకట్నం వంటి చట్టాలపై పూర్తి స్థాయిలో వివరించారు. కార్యక్రమంలో షి టీం సిబ్బంది సునీత, శ్రీలత, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

సదానందం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి, ఆగస్టు 14 : పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్‌కు పీఏగా పని చేసి గతేడాది అనారోగ్యంతో మృతి చెందిన గొర్ల సదానందం సంవత్సరీకం కార్యక్రమానికి మందమర్రి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పార్టీ సేవలను గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎం డీ అబ్బాస్, బర్ల సదానందం, సాగర్‌బాబు, మొగురం శ్రీనివాస్, ఎండీ మజార్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మాట్లాడుతున్న ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

నస్పూర్/ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 14 : సీజనల్ వ్యాధులు, విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు పటి ష్ట మైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, జ్వరాల నియంత్రణపై అధికారులు సమన్వ యంతో చర్యలు చేపట్టాలన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్‌బాల్స్, ఫాగింగ్ చేయాలన్నారు. మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, మున్సిపాలిటీల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. డ్రైడే ఫ్రైడేను కొనసాగించాలన్నారు. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేసేందుకు కార్యాచరణ రూపొందించి అందించాలని ఆదేశించారు. ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డెంగీ, మలేరియా జ్వరాలపై వైద్య సిబ్బందితో సమీక్షలు నిర్వహిస్తూ గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మికి జాతీయ జెండా అందజేత

ఎమ్మెల్యే కోవలక్ష్మికి జాతీయ జెండాను అందజేస్తున్న తపాలా శాఖ అధికారులు

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 14 : హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం పోస్టల్ శాఖా అధికారులు ఎమ్మెల్యే కోవాలక్ష్మి నిఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి గజదత్ సింగ్ షేకావత్ సందేశాన్ని ఎమ్మెల్యేకు వినిపించి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవెయాలని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన గొప్ప వీరులని స్మరించుకొని వారికి ఘన నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ సిబ్బంది గంగాధర్, బాలాజీ, సుధాకర్, మనోజ్, రాకేష్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేయాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 14 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను వెంటనే రెన్యువల్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం డీఐఈవోగా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణమూర్తి, మారుతి, సత్యం, సరళ, యాదగిరి, తో పాటు వివిధ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

వాంకిడి, ఆగస్టు 14 : మరుగుదొడ్లు లేని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని డీఆర్డీవో దత్తారాం సూచించారు. బుధవారం వాంకిడి జీపీలో చేపట్టిన మరుగుదొడ్ల పనులకు మార్కింగ్ చేశారు. మరుగుదొడ్లు మంజూరు కానీ లబ్ధి దారులు మంజూరుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో ఖాజా అజిజ్‌వోద్దీన్, ఏపీవో శ్రావణ్, వాంకిడి పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బిల్‌కలెక్టర్ గోవిందు, ఐకేపీఏపీఎం శ్రీనివాస్, సిబ్బంది, సీహెచ్ విఠల్, వేణు, కవిత తదితరులు ఉన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 14 : కాగజ్‌నగర్ మున్సిపాలిటి పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సమస్య పరిష్కరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణ గత 21 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు బుధవారం సంఘీభావం తెలిపి కార్మికుల సమస్య తెలుసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సీడీఎంఏ పీవీ గౌతమ్ (ఐఏఎస్)తో మాట్లాడి కార్మికుల సమస్య వివరించారు. కార్మికుల సమస్య పరిష్కరించని యెడల తాను కూడ కార్మికులతో కలిసి నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈయన వెంట బీజేపీ నాయకులు సత్యానారాయణ, వీరభద్రచారి, సిందం శ్రీనివాస్, మహిళ నాయకురాల శ్రీదేవీ, తదితరులు పాల్గొన్నారు.

అదేవిదంగా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు కాగజ్‌నగర్ మున్సిపాలిటి పాలకవర్గం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

సిర్పూర్(టీ), ఆగస్టు 14 : ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మూడు మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని సిర్పూర్(టీ) ఎస్‌బిఐ బ్యాంక్ మెనేజర్ నూతన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు ఆవరణలో ఫీల్డ్ అధికారి బాషాతో కలసి వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఆనంతరం మాట్లాడుతూ మొక్కలను మానవ జీవి మనుగడకు మొక్కల పెంపెకం అత్యవసరం అన్నారు. కార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంకు సిబ్బంది మొర్రాయి ప్రసాద్, ఉన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

కౌటాల, ఆగస్టు 14 : గిరిజన గ్రామాల్లో పారిశుధ్య పనులు త్వరగా పూర్తి చేయాలి ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు. బుధవారం మండంలోని మొగడ్‌ధగడ్, విర్దండి, గురుడుపేట గ్రామాల్లో ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జ్వరాల బారిన పడిన వారి వివరాలను తెలుసుకుని వారికి వెంటనే మెరుగైన వైద్యం అందేల చూస్తామన్నారు. ఆమె వెంట ఎస్సీఆర్పీ మడావి పోచాని, కార్యదర్శులున్నారు.

కౌటాల వైద్యాధికారిగా సుంకన్న

కౌటాల, ఆగస్టు 14 : కౌటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా సుంకన్న బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. కొన్ని నెలల నుంచి కౌటాల పీహెచ్‌సీలో వైద్యాధికారి లేక రోగులకు కనీస వైద్యం కూడా అందడం లేదు. ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలకు ఉన్నతాధికారులు చొరవ తీసుకుని లింగపూర్‌లో వైద్యాధికారిగా సుంకన్నను కౌటాల పీహెచ్‌సీకి బదిలీ చేశారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌యూనిట్లు ప్రారంభం

దహెగాం, ఆగస్టు14 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను జిల్లా ప్రధాన కార్యాదర్శి శ్యాంరావు ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ యూనిట్లో బాలురు, గైడ్స్ యునిట్లో బాలికలు ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం స్కౌట్ యూనిట్లో 32 మంది బాలురు, గైడ్స్ యూనిట్లో 32 మంది బాలికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కిషన్‌రావు, డీటీసీ శ్రీనివాస్,జీసీ శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

పెంచికల్ పేట్, ఆగస్టు14 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చిట్యాల నరేశ్, అధ్యక్షుడిగా రాకేష్, ఉపాధ్యక్షుడిగా రాజేష్ , అర్చన, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోశాధికారి శ్రీకాంత్, సలహాదారులు కిష్టయ్య మధుకర్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్ సభ్యులు చంద్రయ్య రాధా గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యే ను కలిసిన బెల్లంపల్లి ఏరియా జీఎం

రెబ్బెన, ఆగస్టు 14 : జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని బెల్లంపల్లి ఏరియా జీఎంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను మార్యద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువతో సన్మానించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలో నూతన గనుల ప్రారంభ అనుమతుల కోసం కృషి చేయాలని కొరినట్లు తెలిపారు.

అక్రమ సంబంధం..వ్యాపారి దారుణ హత్య

మృతుడు దేవయ్య (ఫైల్)

లక్షెట్టిపేట, ఆగస్టు 14: లక్షెట్టిపేట పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్ సమీపంలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం హాజీపూర్ మండలం సబ్బెపల్లికి చెందిన చింతల దేవయ్య అలియాస్ దేవేందర్(37) వంట పాత్రలు విక్ర యించేవాడు. ఈ క్రమంలో హాజీపూర్ మండలం దొనబండకు చెందిన ఓ మహిళతో అక్రమ సంబంధం ఏర్పడింది. ఆమె భర్తకు తెలియడంతో గొడవలు జరిగాయి. అయినా మహిళ తీరు మారకపోవడంతో మనస్తాపంతో భర్త ప్రభాకర్ కొద్ది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి దేవేందర్‌పై ప్రభాకర్ అన్నలు కోట సత్తయ్య, కోట అంజయ్యతో పాటు మరికొంత మంది బంధువులు కక్ష పెంచు కున్నారు. మంగళవారం లక్షెట్టిపేటకు పాత్రలు విక్రయించేందుకు వచ్చిన దేవయ్యతో మాట కలిపి ఓ వైన్ షాప్‌లో అతిగా మద్యం తాగారు. దేవయ్య బైక్‌పై ఇంటికి వెళ్తుండగా వెంబడించి బలమైన ఆయుధంతో తలపై కొట్టి చంపేశారు. ఈ విషయం తెలుసుకున్న లక్షెట్టిపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు లక్షెట్టిపేట సీఐ నరేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

బెల్లంపల్లి, ఆగస్టు 14 : మండల, పట్టణ పరిధిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయాధికారి కల్పన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లు పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారుల లైసె న్స్ రద్దు చేస్తామన్నారు.

బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

మంచిర్యాల (ఏసీసీ), ఆగస్టు 14: కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్ర మంలోనాయకులు శ్రీపతి రాములు, శాఖపూరి భీం సేన్, కట్కూ రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిర్పూర్(టీ) ఎస్ఐ బదిలీ

సిర్పూర్(టీ), ఆగస్టు 14 : సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ బుధవారం బదిలీ అయ్యారు. సిర్పూర్(టీ) నూతన ఎస్ఐగా రామగుండం కమిషనరేట్ పరిధిలో సీఎస్‌బీగా విధులు నిర్వహిస్తున్న కమలాకర్‌ను బదిలీ చేసినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సిర్పూర్(టీ) ఎస్ఐగా విధులు నిర్వర్తించిన దీకొండ రమేశ్ డీఎస్‌బీ ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు.

కాగజ్‌నగర్ రూరల్ సీఐ బదిలీ

కాగజ్‌నగర్, ఆగస్టు 14 : కాగజ్‌నగర్ రూరల్ సీఐ రాంబాబును మల్టీజోన్ హైదారాబాద్‌కు బదిలీ చేస్తు బుధవారం పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ ఆయ్యాయి. అక్కడే మల్టీ జోన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ శ్రీనివాసరావు కాగజ్ నగర్ రూరల్ సీఐగా బదిలీ చేశారు.

ఆదర్శపాఠశాలను సందర్శించిన సీఐ

సిర్పూర్(యు), ఆగస్టు 14 : విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సీఐ రమేశ్ కోరారు. మండల కేద్రంలోని బుధవారం తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వ్యసనాలకు అలవాటు పడవద్దు అని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రంలో ఎస్ఐ బిరామకృష్ణ రావ్, కానిస్టేబుల్ జగ్దీష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 14 : విద్యార్థులు, యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రముఖ వైద్య నిపుణులు డా.శివదర్శన్ పేర్కొన్నారు. బుధవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్యం-పరిశుభ్రత అంశపై ఆయన ప్రసంగించారు. విద్యార్థులు ధూమపానం, మద్యపానం మొదలగు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, అకాడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్ పాల్గొన్నారు.

వాహనాలను కండీషన్లో ఉంచుకోవాలి

మంచిర్యాల డీసీపీ భాస్కర్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 4 : పోలీస్ పెట్రో కార్, హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాలు మంచి కండీషన్లో ఉంచుకోవాలని మంచార్యాల డీసీపీ అన్నారు. బుధవారం మంచిర్యాల జోన్ పరిధిలోని పెట్రో కార్, రక్షక్, హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను బెల్లంపల్లి ఎంటీవో సంపత్ తో కలిసి వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ వాహనాలు నిరంతరం వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయన్నారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వలస కూలీ మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని ముఖరాం చౌరస్తా సమీపంలో మోబైల్ షాపు ఎదుట మద్యం సేవించి మహారాష్ట్రకు చెందిన వలస కూలీ మృతి చెందినట్లు ఏఎస్ఐ దివాకర్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం బల్లార్షాలోని కన్నంబరి వాడకు చెందిన ఏట కైలాస్ రెడ్డి (40) కొన్ని రోజుల క్రితం మంచిర్యాలకు కూలీ పని నిమిత్తం వలన వచ్చి పెయింటింగ్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగించేవాడని, మద్యానికి బానిసై గత రెండు రోజుల క్రితం ముఖరాం చౌరస్తాలోని సెల్ పాయింట్ ముందు మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి బంధువులకు సమాచారం అందించారన్నారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు మార్చురీ గదిలో భద్రపరిచారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సూపర్‌వైజర్ ను సస్పెండ్ చేయాలి

తాండూర్ పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

తాండూర్, ఆగస్టు 14 : బెల్లంపల్లిలో ఆశా కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్న సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేయాలంటూ ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు, తాండూరు మండల ఆశా కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తాండూరు పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు రాజేశ్వరి, సీఐటీయూ నాయకులు వేల్పుల శంకర్ మాట్లాడుతూ షంషీర్‌నగర్ పీహెచ్‌సీలో పనిచేస్తున్న సూపర్ వైజర్ మధు అకారణంగా ఆశా కార్యకర్తలను అసభ్య పదజాలంతో దూషించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు కవిత, నర్సుబాయి, లక్ష్మి, సునీత, సుమలత, శ్రీదేవి, భాగ్య, సావిత్రి, భారతి, తిరుమల, రేవతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 14 : షంషీర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ మధును విధుల నుంచి వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్ధార్ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.

కాకో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే

కాకో ఆలయ అభివృద్ధికి కృషి

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

దండేపల్లి, ఆగస్టు 14 : పద్మల్‌పురి కాకో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. దండేపల్లి మండలంలోని గుడిరేవు గోదావరి తీరాన ఉన్న పద్మల్‌పురి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాకో అమ్మవారికి మొక్కులు చెల్లించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో ఆలయంలో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. గత యేడాది వర్షాలకు వరదలు వచ్చి ఆలయానికి తీవ్ర నష్టం జరిగిందని, ఆలయ ఆవరణలో ఉన్న మార్బుల్ కొట్టుకుపోయాయని తెలియజేయగా, ఆలయంలో మార్బుల్ ఏర్పాటు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుడిమెత సోము, నాయకులు మోహన్ రావు, సలావుద్దీన్(సల్లు), మంజుభార్గవి, శ్రీనివాస్ ఉన్నారు.

వ్యసనాలకు బానిస కావొద్దు

బెల్లంపల్లి, ఆగస్టు 14 : యువత వ్యసనాల కు బానిస కావద్దని ఆవునూరి అంజయ్య అన్నారు. మాదక ద్రవ్యాలు వాటి ప్రభావం పై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎడ్ల సోమయ్య, లెక్చరర్లు,బోధనేతర సిబ్బంది ఉన్నారు.

కార్మికులకు నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 14 : శ్రీరాంపూర్ ఆర్కే 7గనిలో కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలని బీఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు చాట్లా అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ ఆర్కే 7గనిపై బీఎంఎస్ నాయకులు అలయ్-బలాయ్ కార్యక్రమం నిర్వహిం చారు. కార్మికులను వారి సమస్యలు అండిగి తెలుసుకున్నారు. సూపర్‌వైజర్లు కార్మికులను వేదించడం మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఎంఎస్ పిట్ కార్యదర్శి మోతె ఓదెలు, నాయకులు గొళ్ల మహేందర్, సతీష్‌కుమార్, ప్రశాంత్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

లక్షెట్టిపేట, ఆగస్టు 14 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే డెంగీతోపాటు జ్వరాలు సోకే అవకాశం ఉందని మంచిర్యాల డీఎల్‌పీవో ధర్మరాణి గ్రామస్తులకు సూచించారు. బుధవారం పట్టణంలోని వెంకట్రావుపేట గ్రామాన్ని డీఎల్‌పీవో ఎంపీడీవోతో కలిసి పరిశీలించారు. ఇటీవల డెంగ్యూ జ్వరంతో మంచిర్యాలలో ట్రీట్‌మెంట్ తీసుకుని ఇంటికి వచ్చిన సుమలతను కలిసి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో సరోజ, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వెంకటరమణ, పంచాయితీ సెక్రటరీ సాయికృష్ణ, బూస రాజు రాజన్న, కైవల్య తదితరులు ఉన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

దండేపల్లి, ఆగస్టు 14 : సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ముందుండాలని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ బండ సుమలతకు బుధవారం కుట్టు మిషన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి మల్లికార్జున్, కొండు జనార్ధన్, బొలిశెట్టి రాజన్న, కర్నె నరేందర్, గడ్డం రాంచందర్, సత్యం, రాజన్న ఉన్నారు.

మండల అధ్యక్షుడిగా సిడం మోతీరాం

కాసిపేట, ఆగస్టు 14 : నర్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కాసిపేట మండల అధ్యక్షుడిగా సిడం మోతిరాం నియమితులయ్యారు. ఈ మేరకు నర్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ పాండురంగ్ నర్వాడే నియామక పత్రాన్ని అందించారు.

కిష్టాపూర్‌లో ఎంపీడీవో పర్యటన

జైపూర్, ఆగస్టు14: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ సూచించారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో డెంగీ కేసు నమోదైనందున గ్రామాన్ని ఎంపీవో బాపు, ఇతర సిబ్బందితో కలిసి సందర్శించారు. ఇంటి చుట్టు ప్రదేశాలలో నీరు నిలువలేకుండా చూడాలన్నారు. నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో దోమల నివారణ లిక్విడ్ చల్లించారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

హాజీపూర్, ఆగస్టు 14 : మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతు యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండేకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు మండల విద్యాధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.

జీఎంను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్, ఆగస్టు 14 : శ్రీరాంపూర్ ఎస్‌వోటూజీఎంగా వచ్చిన ఎన్ సత్యానారాయణను బుధవారం జీఎం ఆఫీస్‌లో టీబీజీకేఎస్ నాయకులు సన్మానించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పానగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్‌లు ఎస్‌వోటూజీఎం సత్యనారాయణను సన్మానించారు.

16న ఆయుర్వేద వైద్య శిబిరం

ఎం.శ్రీనివాస్ జీఎం

రెబ్బెన, ఆగస్టు 14: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో గల సీఈఆర్ క్లబ్ లో ఈ నెల 16వ తేదీన ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించటం జరుగుతుందని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా మాతారీసెర్చ్ సెంటర్ హైద్రాబాద్ డాక్టర్ విశ్వనాథమహర్షి ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 14 : సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, సిర్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. కాగజ్‌నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సతీశ్ ఎమ్మెల్యే, ఎంపీకు జాతీయ జెండాను బుధవారం అందించారు.

రెబ్బెనలో..

రెబ్బెన, ఆగస్టు 14: భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని గోలేటిలో బుధవారం జాతీయ జెండాలు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు.